RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజా ప్రతినిధి దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు

సంప్రదించండి

7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 186 బుధవారం, మే 07 2025, పేజీలు - 4 వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

## మీ సత్తా నిరూపించుకోండి కేటీఆర్‌కు సీతక్క సవాల్



**హైదరాబాద్, మే 6:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి సీతక్క ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళ వారం మీడియాతో మాట్లాడు తూ.. సీఎం రేవంత్ రెడ్డిపై అనవసర వ్యాఖ్యలతో కేటీఆర్ తన అసహనాన్ని ప్రదర్శిస్తున్నారని మంత్రి సీతక్క మండిపడ్డారు. గత ప్రభుత్వం కొన్ని వర్గాలకే కొమ్ముకాసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని విమర్శించారు. కేసీఆర్ అప్పు.. తెలంగాణ భవిష్యత్తుకు ముప్పుగా దాపురించిందన్నారు. కేసీఆర్ నిర్వాకం వల్ల నెలకు 6 వేల కోట్ల ప్రజాధనాన్ని అప్పుల చెల్లింపుల కోసం మళ్లించాల్సి వస్తోందని తెలిపారు. సత్తా ఉన్న నాయకుడు కేసీఆర్ అయితే.. పత్తా లేకుండా ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. సత్తా ఉంటే అసెంబ్లీకి వచ్చి సత్తా నిరూపించుకోవాలని హితవుపలికారు.

ఉద్యోగుల పోరాటాన్ని వాడుకున్న చరిత్ర బీఆర్ఎస్ ది అంటూ ఫైర్ అయ్యారు. 40 మంది ఆర్టీసీ కార్మికుల ఉసురు తీసింది మీరు కాదా? అని ప్రశ్నించారు. ఉపాధ్యాయ, ఉద్యోగ నాయకుల ఇంటి తలుపులు పగుల గొట్టింది ఎవరు కేటీఆర్ అని నిలదీశారు. ఎందరో ఉద్యమకారులను అవమానపరిచి బయటకు పంపిన చరిత్ర గులాబీ పార్టీ ది అంటూ మండిపడ్డారు. అప్పులు, అమ్మకాలు తప్ప బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి శూన్యమంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఒక గాలి బుడగ అని ఎన్నికల్లో ప్రజలే తేల్చారన్నారు.

## మంత్రి పొన్నం చర్చలు సఫలం..
### ఆర్టీసీ కార్మికుల సమ్మె వాయిదా..




**హైదరాబాద్:**తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమ్మె వాయిదా పడింది. రేపటి నుంచి సమ్మె చేయాలని నిశ్చయించుకున్న ఆర్టీసీ జేఏసీ నాయకులతో రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ జరిపిన చర్చలు సఫలమయ్యాయి. జేఏసీ నేతల డిమాండ్లను సమ్మతి తెలపడంతో ప్రస్తుతానికి సమ్మె విరమించుకున్నట్లు వారు ప్రకటించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ముగ్గురు ఐఏఎస్ అధికారులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో లోకేశ్ కుమార్, కృష్ణభాస్కర్, నవీన్ మిత్తల్ ఉంటారు. కమిటీ ఉద్యోగ సంఘాలతో చర్చించి వారంలోగా పరిష్కారం చూపాలని సర్కార్ ఆదేశాలిచ్చింది. తమ డిమాండ్లను తీర్చకపోతే ఈ నెల మే 7వ తేదీ నుంచి సమ్మెకు దిగుతామని ఆర్టీసీ జేఏసీ నేతలు ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో వెంటనే ఆర్టీసీ యాజమాన్యం ఉద్యోగులకు బహిరంగ లేఖ రాసింది. ఇప్పుడిప్పుడే ఆర్థికంగా పుంజుకుంటున్న ఆర్టీసీని సమ్మె ద్వారా దెబ్బతీయవద్దని కోరింది. అలా కాకుండా మొండిగా సమ్మెకు దిగితే మాత్రం కఠిన చర్యలు తప్పవని కూడా హెచ్చరించింది. ఎస్మా చట్టం ప్రకారం ఆర్టీసీలో సమ్మెలు చేయడం నిషేధం. ఇదిలా ఉంటే, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ఉద్యోగులతో జరిపిన చర్చలు విజయవంతమయ్యాయి.

## అసలు ఆ పాల్వంచ చెక్ పోస్ట్ లో
# ఏం జరుగుతుంది

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,( పాల్వంచ ) ఆర్టిఏ చెక్ పోస్ట్ వద్ద అసలేమీ జరుగుతోందో
- ప్రైవేట్ గుమాస్తాలతో,రిటైర్ అయిన ఉద్యోగులతో వసూళ్ళ పరం
- ప్రతి వాహనం నుండి 500 రూపాయల నుండి 1000 రూపాయల వరకు వసూళ్ళు?
- రోజుకో 200000 రెండు లక్షల రూపాయలు వసూళ్లు?




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,(పాల్వంచ) ఆర్ టి ఏ చెక్ పోస్ట్ వద్ద అసలేమీ జరుగుతుది. చెక్పోస్ట్ అంటే దొంగ రవాణాను అరికట్టే విధంగా ఉండాలి ఈ చెక్ పోస్ట్ లో. అలాంటివి ఏమీ ఉండవు ఒక్క పచ్చ నోటు సమర్పిస్తే అంతే సంగతులు ఆర్టీవో దందా అంతా ఇంతా కాదని పలువురు లారీ డ్రైవర్లు ఆరోపిస్తున్నారు. సుమారుగా 10 మంది వరకు ప్రైవేట్ గుమస్తాలను, ఉద్యోగులను అనాధికారికంగా కొలువులో పెట్టుకొని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. తెలంగాణ నుండి ఆంధ్రాకు ఆంధ్రా నుండి తెలంగాణాకు వచ్చే ప్రతి గూడ్స్ వాహనం నుండి 500 నుండి 1000 వరకు రసీదులు ఇవ్వకుండా అక్రమ వసూళ్లు చేస్తూ జేబులు నింపుకుంటున్నారు . పరిసర ప్రాంతాల్లో రైతులు పొలాలకు వెళ్ళు వచ్చే సమయంలో వారి వాహనాలు కూడా ఆపి డబ్బులు వసూలు చేస్తున్నట్లు రైతులు బహిరంగంగా చెప్పుకుంటున్నారు. ప్రైవేటు గుమస్తాలు కొత్తగూడెం ఖమ్మం కరీంనగర్ ప్రాంతాల చెందిన వారిని గుమ్మస్తాలుగా నియమించుకొని,వారితో రోజుకు సుమారుగా 150000 ఒక లక్ష యాభై వేల నుండి 200000 రెండు లక్షల వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఇక్కడి అధికారులు మూడు నుంచి నాలుగు రోజులు నిరాటంకంగా విధులు నిర్వహిస్తున్నారు. డ్యూటీలో ఉన్న అధికారి నిద్రపోయిన సమయంలో ప్రవేట్ గుమస్తాలు వారి ఇష్టారాజ్యంగా వాహనదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. అసలు అన్ని రోజులు అధికారులు విధులు నిర్వహించవచ్చా ? దీనిపై జిల్లా రాష్ట్ర రవాణా శాఖ అధికారులు ఎందుకు స్పందించట్లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఈ విధంగా విధులు నిర్వహిస్తూ



ఉంటే ఆ శాఖ ఉన్నతాధికారులు ఏమి చర్యలు తీసుకోకుండా ఉండటానికి కారణం వారికి కూడా సంబంధిత ఆర్టీఏ చెక్ పోస్ట్ నుంచి లంచాలు అందుతున్నట్లు పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇట్టి విషయమై. ఇంత తంతు జరుగుతున్నప్పటికి జిల్లా అధికారులకు తెలవకుండా ఉండదా ఏసీబీ అధికారులు స్పందించి కొత్తగూడెం జిల్లా ,(పాల్వంచ) ఆర్టిఏ చెక్పోస్ట్ లో జరుగుతున్న అక్రమ వసూళ్లు ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా విధులు నిర్వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కొత్తగూడెం ప్రజలు, పరిసర ప్రాంత రైతులు వాహనదారులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. వేచి చూడండి ,

(మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక) ఎపిసోడ్ 2

## మిస్ వరల్డ్ 2025
### ఓరుగల్లుకు వచ్చే సుందరీమణులకు మెనూ




**హైదరాబాద్:**మిస్ వరల్డ్ 2025 పోటీలకు రంగం సిద్ధమవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను మరో మెట్టుకు తీసుకెళ్లే ఈ పోటీల వేళ.. ప్రపంచ వ్యాప్తంగా వచ్చే సుందరీమణులను తెలంగాణలోని వేర్వేరు ప్రాంతాల్లో పర్యటించేలా వారి షెడ్యూల్ ను సిద్ధం చేయటం తెలిసిందే. ఇందులో భాగంగా ఈ నెల పద్నాలుగున ఓరుగల్లుకు రెండు టీంలు వెళ్లనున్నాయి. కాకతీయుల కాలం నాటి చారిత్రక వేయిస్తంభాల గుడి.. వరంగల్ ఖిలా.. రామప్ప దేవాలయాల్ని సందర్శించనున్న సుందరీమణులకు.. అదిరే అతిథ్యాన్ని సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా వారి కోసం ప్రత్యేక మెనూను సిద్ధం చేస్తున్నారు. దాదాపు 75 రకాల వంటలను హనుమకొండలోని కాకతీయ హరిత హొటల్లో సిద్ధం చేసేందుకు వీలుగా ఉన్నతాధికారులు ప్లాన్ చేశారు.
పచ్చి పులుసు.. నాటుకోడి కూర.. బోటి మటన్ సహా ఫ్రెంచ్ కోకావిన్ (చికెన్ మీద వైన్ పూసి నిప్పులపై కాల్చే వంటకం).. స్పానిష్ పైఎల్లా.. గ్రీన్ మొసాకో (గుడ్లు.. బంగాళదుంపలతో తయారు చేసే వంటకం) షినిజ్జల్ (మాంసాన్ని చిన్న చిన్న ముక్కలుగా కోసి వాటికి వైన్ పూసి సిద్ధం చేసే వంటకం).. ఇటాలియన్ పిజ్జా.. అమెరికా బర్గర్.. ఫ్రైడ్ చికెన్.. ఇలా చెప్పుకుంటూ పోతే బోలెడన్ని వంటకాల్ని సిద్ధం చేస్తున్నారు. ఈ నెల 14న వరంగల్ కు వచ్చే ప్రపంచ సుందరీమణుల టీంలోని కొందరికి డిన్నర్ లో భాగంగా వడ్డించే వంటకాల మెనూ.

## 'తల్లికి వందనం' పై తాజా నిర్ణయం
### అర్హులు వీరే, నిబంధనలు




**అమరావతి** :ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే హామీ ఇచ్చిన విధంగా ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ తొలి విడత నిధులకు సమాయత్తం అవుతోంది. ఈ మేరకు మార్గ దర్శకాల పైన కసరత్తు జరుగుతోంది. దీంతో పాటుగా విద్యా సంవత్సరం ప్రారంభంలోగా తల్లికి వందనం అమలు పైన నిర్ణయం చేసారు. తాజాగా సీఎం చంద్రబాబు ఈ పథకం అమలు పైన స్పష్టత ఇచ్చారు. కాగా, ఇకే విడతలోనే అమలు చేస్తారా.. రెండు విడతలుగా చెల్లిస్తారా అనేది చర్చగా మారింది. ఇక.. దాదాపుగా ఈ పథకం అమలులో నిబంధనలు ఖరారైనట్లు తెలుస్తోంది. అమలు పై కసరత్తుఏపీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగా తల్లికి వందనం పైన కసరత్తు చేస్తోంది. బడ్జెట్ లో ఈ పథకం కోసం నిధులు కేటాయించారు. హామీ ఇచ్చి విధంగా ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ రూ 15 వేలు చొప్పున ఇస్తామని తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. అదే సమయంలో ఈ పథకం అమలుకు సంబంధించి మార్గదర్శకాలు ఇప్పుడు లబ్దిదారుల ఎంపికలో కీలకం కానున్నాయి. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభంలోగానే తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేస్తామని ప్రభుత్వం ఇప్పటి కే పలు మార్లు స్పష్టం చేసింది.

శ్రీకాకుళం జిల్లాలో మత్స్యకార భరోసా విడుదల సమయంలో తల్లికి వందనం పై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేసారు. ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ పథకం అమలు చేస్తామని మరో సారి స్పష్టం చేసారు.

## తెలంగాణ అప్పులకు కారణమిదే..
### మంత్రి పొంగులేటి హాట్ కామెంట్స్



**ఖమ్మం జిల్లా:** కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో భారీగా అవినీతికి పాల్పడిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం రూ. 8 నుంచి రూ. 19 వేల కోట్లకు పైగా అప్పు చేసిందని ఆరోపణలు చేశారు. వడ్డీకి అప్పు తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్రం మీద కేసీఆర్ గుదిబండ పెట్టిందని ఆరోపించారు. ఆ అప్పులు తీర్చుకుంటూ తమ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని ఉద్ఘాటించారు. నిజాన్ని తప్పుగా మార్చుతూ ప్రజలను బీఆర్ఎస్ నేతలు తప్పుదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ పెద్ద మహా వృక్షం.. ఆ మహా వృక్షం కింద ఎన్ని కోట్ల మంది అయినా సేద తీర్చుకోవచ్చని చెప్పారు. ఇవాళ(మంగళవారం) కూసుమంచిలో కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి ఎత్తు పల్లాలు సహజమని అన్నారు. బ్యాంకులను జాతీయం చేసి పేదవారికి ప్రభుత్వ ఆస్తులను కాంగ్రెస్ పంచి ఇచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీనే అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గుర్తుచేశారు. ప్రాంతీయ పార్టీలు తారాజువల్ల ఎగిరి కిందపడతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

## పిల్లల పేర్లు విషయంలో తగ్గేదంటున్న సీఎం



**తమిళనాడు:**తమిళనాడు రాష్ట్రంలో ప్రభుత్వ కార్యాలయాల బోర్డులు, వాణిజ్య సంస్థలు, షాపింగ్ మాల్స్, రెస్టారెంట్స్, ప్రభుత్వ ఉత్తర్వులు అన్ని తమిళంలోనే ఉండాలని స్టాలిన్ సర్కార్ ఇటీవల సూచించిన సంగతి తెలిసిందే. అలాకానిపక్షంలో జరిమా నాలు తప్పవని హెచ్చరిస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో పిల్లల పేర్ల విషయంలోను కీలక సూచన చేశారు స్టాలిన్. అవును... జాతీయ విద్యా విధానంపై కేంద్ర ప్రభుత్వానికి, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య గత కొంతకాలంగా వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ప్రధానంగా అప్పటి నుంచి స్టాలిన్ సర్కార్ తగ్గడం లేదు! ఇందులో భాగంగా... ఇకపై రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులంతా తప్పనిసరిగా వారి వారి సంతకాలను తమిళ భాషలోనే పెట్టాలని ఆదేశాలు జారీ చేసింది. ఇదే క్రమంలో తాజాగా... తమిళనాడు ప్రజలు వారి పిల్లలకు తమిళ పేర్లే పెట్టాలని ఆ రాష్ట్ర సీఎం స్టాలిన్ కోరారు. ఈ సందర్భంగా మన దైనందిన జీవితంలో తమిళాన్ని మరింతగా భాగం చేసుకోవాలని.. తమిళనాడులో బ్రతికే మన బిడ్డలకు ఇంగ్లిష్ లేదా ఉత్తరాది పేర్లు పెట్టుకునే అలవాటును మార్చుకోవాలని సూచించారు. కాగా... ఇటీవల చెన్నైలో జరిగిన డీఎంకే ఎమ్మెల్యే వేలు కుమార్తె పెళ్లి కార్యక్రమంలోనూ ఆయన ఇదే ఆకాంక్షను వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... పిల్లలకు పెట్టడానికి తమిళ పేర్లు, వాటి అర్థ వివరణలతో కూడిన ప్రత్యేక వెబ్ సైట్ ను ప్రారంభించనున్నట్లు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రకటించారు. డీఎంకే నాయకులు, కార్యకర్తల ఇంటి శుభకార్యాలకు హాజరయ్యే స్టాలిన్.. పుట్టబోయే పిల్లలకు అందమైన తమిళ పేర్లు పెట్టాలంటూ కుటింబీకులకు సూచించడం పరిపాటిగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో... తమిళ అభివృద్ధి శాఖ లేక తమిళ్ వర్చువల్ అకాడమీ ద్వారా వెబ్ సైట్ రూపొందిస్తే బాగుంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఈ విషయంలో మరోసారి నొక్కి చెప్పారు.

## సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ కౌంటర్..



**హైదరాబాద్:** 'నన్ను కోసినా ఉన్న ఆదాయానికి మించి ఉద్యోగులకు పైసా ఇవ్వలేను' అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా మంగళ`వారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... స్వతంత్ర భారతదేశంలోనే అత్యంత అసమర్థ సీఎం రేవంత్ రెడ్డి అని, ఉద్యోగుల త్యాగాల గురించి ముఖ్యమంత్రికి ఇసుమంత కూడా తెలియదని తీవ్ర స్థాయిలో విమర్శించారు. తెలంగాణ ఎన్జీవోల త్యాగల స్ఫూర్తితో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిందని, ఉద్యోగులకు మాజీ సీఎం కేసీఆర్ 73 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చారన్నారు. ఉద్యోగాలు పోయినా.. తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యోగులపై సీఎం రేవంత్ రెడ్డి మాటలు బాధాకరమని అన్నారు. తెలంగాణను శపిస్తే సహించం..కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చెప్పిందే ఉద్యోగులు అడుగుతున్నారని, ప్రజల ముందు ఉద్యోగులను విలన్‌లుగా చిత్రీకరించే కుట్ర రేవంత్ రెడ్డి చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. అందాల పోటీలకు రూ, 200 కోట్లు ఉన్నాయి కానీ.. ఉద్యోగులకు ఇవ్వటానికి డబ్బులు లేవా అని ప్రశ్నించారు. నాయకత్వ లోపం.. కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు పెట్టిన శాపం అని అన్నారు. తండ్రి లాంటి ముఖ్యమంత్రే సొంత రాష్ట్రానికి శాపాలు పెట్టడం స్వతంత్ర భారతదేశంలో ఎక్కడా లేదని అన్నారు.

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ పోరాటాల ఫలితమే ఆర్టిఐ ప్రధాన కమిషనర్ ను నియమించడం

**వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్**



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ప్రతి ఒక్క సభ్యుల కృషి ఫలితమే సమాచార ప్రధాన కమిషనర్‌ను నియమించడం అని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క లకు పత్రికా ప్రకటన ద్వారా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నిరంతరం ప్రజల హక్కులకై పోరాటం చేస్తూ పలుమార్లు పత్రిక సమావేశాలు మంత్రులకు రిప్రజెంటేషన్లు, ఇవ్వడం మూలంగానే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తెలంగాణ రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ గా చంద్రశేఖర్ రెడ్డిని నియమించింది అన్నారు. ప్రజల హక్కులను పరి రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో హక్కుల పరిరక్షణకు పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతి, రాష్ట ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు కొండంతా అండ

**కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్**



**మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం:** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు కొండంత అండగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు. ముస్త్యాల గ్రామానికి చెందిన మీస భాస్కర్ కు గత కొంతకాలం క్రితం రైస్ కుక్కర్ పేలి ప్రమాదం జరిగి తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. వారు నిరుపేద కుటుంబం కావడంతో ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కాంగ్రెస్ నాయకుడు బండారు సతీష్ వెంటనే నాగపురి కిరణ్ దృష్టికి తీసుకెళ్లగా ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును వారి ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న నాగపూరి కిరణ్, బండారి సతీష్ లకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మీస శ్రీశైలం, గుంటి వేణు, చిరంజీవి, రమేష్, రాజు, ఉదయ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రలను పరిశీలించిన డిఆర్ ఓ భుజంగరావు



**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 6,:**కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీలు చేయాలని జిల్లా డిఅర్ ఓ భుజంగరావు ఆదేశించారు. మంగళవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా చేగుంట మండలం వడియారం గ్రామంలో పి ఎ సిఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డి ఆర్ ఓ, తాసిల్దార్ శ్రీకాంత్,సంబంధిత వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ధాన్యం సేకరణ, ట్యాబ్ ఎంట్రీలు,కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటి దాకా సేకరించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం సేకరించిన వెంటనే వాటి వివరాలను ట్యాబ్ ఎంట్రీ చేయాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలు మేరకు ధాన్యం తీసుకువచ్చిన రైతుల నుంచి నిబంధనల ప్రకారం తూకం వేయాలని ఆదేశించారు. ధాన్యం డబ్బులు రైతుల బ్యాంక్ ఖాతాల్లో పడేలా చూడాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీపీఆర్ఓ, చేగుంట తాసిల్దార్ శ్రీకాంత్, ఏపీఎం,నర్సమ్మ,గిర్ధావర్,జయ భారత రెడ్డి, సంతోష్‌రావు, ఐకెపి సిబ్బంది, రైతులు, పాల్గొన్నారు

## బీజేపీ మండల అధ్యక్షుడిగా దొంతి రెడ్డి ఎల్లారెడ్డి



**మన ప్రజాప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట, మే 6 :** భారతీయ జనతా పార్టీ నూతన మండల అధ్యక్షుడిగ గొల్లపల్లి గ్రామానికి చెందిన దొంతి రెడ్డి ఎల్లారెడ్డి ను జిల్లా కమిటీ ఆధ్వర్యంలోఎన్నుకున్నారు.ఎల్లారెడ్డి గతంలో రెండు అధ్యక్షుడుగా, ప్రస్తుతం తాజా మాజీ సర్పంచ్ కూడా చేసారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి తనను మండల అధ్యక్షుడుగా ఎన్నుకున్నం దుకు మెదక్ ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కార్యవర్గం, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని, పార్టీ పటిష్టానికి కృషి చేస్తానని, అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు వ్యవహరిస్తూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక మెజార్టీ స్థానాల్లో కాషాయ జెండా ఎగుర వేయడమే లక్ష్యమని అన్నారు. ప్రతి కార్యకర్త తనకు అండగా ఉండాలని కోరారు.

## పాకిస్తాన్ జాతీయులను వెనక్కి పంపే ప్రక్రియను వేగవంతం చేయాలి

**ఇల్లంతకుంట మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్**



**మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 06 మే:**భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పాకిస్తాన్ జాతీయుల వివరాలను సేకరించాలని తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ ఫహల్గాం సంఘ టన ఒక క్రూరమైన ఘటనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ ఘటన తర్వాత ఉగ్రవాద చర్యకు ప్రతి చర్యగా పాకిస్తాన్ కు సంబంధించిన అన్ని దౌత్య విషయాలను భారత ప్రభుత్వం రద్దు చేసింది అన్నారు. పాకిస్తాన్ కి నీటిని నిలుపుదల విమానయాన నిలుపుదల నౌకాయాన నిలుపుదల మొదలగు విషయాలపై ఉత్తర్వులు జారీ చేసింది అన్నారు. పాకిస్తాన్ పౌరులకు సంబంధించిన వీసాల రద్దు సంబంధించి 25/ 04/ 2025 రోజున ఉత్తర్వులు చేశారు. ఈ ఉత్తర్వులను అనుసరించి మండలంలోని పాకిస్తాన్ పౌరుల వివరాల సేకరణ,అలాగే వారిని వెనక్కి పంపే ప్రక్రియ కూడా వేగ వంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బత్తిని సాయి గౌడ్ రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం, జిల్లా నాయకులు దేశెట్టి శ్రీనివాస్, కొలనూరు ముత్తవ్వ ,మామిడి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## పాలి హౌస్ ద్వారా వ్యవసాయం లో తక్కువ ఖర్చులు ఎక్కువ దిగుబడి

**జిల్లా అదనపు డీఆర్డీఓ బోయిని సరస్వతి**




**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట , మే 6:** తక్కువ సమయంలో ఎక్కువ ఉత్పత్తి వచ్చే విధంగా కూరగాయలు పంటలు పండించలని అదనపు డిఆర్డిఏ బోయిని సరస్వతి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో సేర్ప్ ఆధ్వర్యంలో, ఖేతి ఎన్జీఓ సంస్థ సంయుక్తంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మినీ పాలి హౌస్, ఎల్లమ్మ తల్లి మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటుచే సమావేశంలో మాట్లాడుతూ తక్కువ సమయంలో ఎక్కువ ఉత్పత్తి వచ్చే విధంగా కూరగాయలు పండించడానికి పాటించాల్సిన పద్ధతుల అంశంపై మహిళా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సరస్వతి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రకాష్ మాట్లాడుతూ తక్కువ సమయంలో ఎక్కువ పంట దిగుబడి వచ్చే విధంగా కూరగాయలు పండించేందుకు పాలి హౌస్ ఎంతో ఉపయోగ పడతాయని, పాలి హౌస్ ద్వారా పంటలు పండిస్తే కోతుల బెడద, చీడ పురుగుల బెడద, కూడా ఉండదని అన్నారు. రైతులు పండించిన కూరగాయలకు మార్కెటింగ్ అవకాశం కల్పిస్తామని తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో ముందుంజ లో ఉంటూ, వ్యవసాయం పై కూడా మక్కువ చూపిస్తూ మంచి పంటలు పండిస్తూ ఆర్థికంగా ఎదిగేందుకు ముందుకు వస్తున్నారని, ఇది శుభ పరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి యాదగిరి, సేర్ప్ ప్రతినిధి డి.పి.ఎం శేఖర్, కమ్యూనిటీ కో ఆర్డినేటర్ లు సుల్తానా, సంతోష, అనిత, మండల సమాఖ్య అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లాలో గొర్రెకుంట లోని బెల్ ఇండస్ట్రీ స్వీట్స్ మరియు కారా మిక్చర్ తయారీ కేంద్రంపై తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్కోఫ్ఫోర్స్ బృందం ఆకస్మిక దాడులు





**మన ప్రజా ప్రతినిధి / ఉమ్మడి వరంగల్ :**తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి. జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ రోహిత్ రెడ్డి స్వాతి, శ్రీశికలతో కూడిన బృందం వరంగల్ జిల్లా గొర్రెకుంట లో శ్రీ భవాని స్వీట్స్ మరియు కారా తయారీ కేంద్రం (బెల్ బ్రాండ్) లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తయారీ కేంద్రం నందు కారా మరియు స్వీట్స్ తయారు చేసే పరిసరాలు పూర్తిగా అపరిశుభ్రంగా ఉండడం, ఫుడ్ హ్యాండ్లర్స్ సరైన పరిశుభ్రతను పాటించక పోవడం, హెయిర్ క్యాప్స్ మరియు హ్యాండ్ గ్లౌజ్ ఉపయోగించకపోవడంతుప్పు పట్టిన యంత్రాలను ఆహార పదార్థాల తయారీకి ఉపయోగించడం, గోడలు మరియు పైకప్పులో కూడిన బూజు పట్టి ఉండడం, కాలం చెల్లిన బిస్కెట్స్ మరియు ఇతర కన్ఫెక్షనరీ పదార్థాలు, శనగపప్పు లాంటివి గుర్తించడం పై ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ అయిన వి. జ్యోతిర్మయి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తూ, అప్పటికప్పుడే సుమారు రెండు లక్షలు నలభై వేల రూపాయల విలువగల1800 కిలోల కాలం చెల్లిన శనగపప్పు, సుమారు లక్ష 50 వేల రూపాయల విలువ గల లేబుల్ డిఫెక్ట్స్ కలిగినటువంటి ఇతర కన్ఫెక్షనరీ ప్రజల ఆరోగ్యానికి భంగం కలగ కూడదని వాటిని ఎఫ్ ఎస్ ఎస్ 2006, చట్టం ప్రకారం సీజ్ చేసి నోటీసులు జారీ చేయడం జరిగింది మరియు అనుమానిత శాంపిలను సేకరించి హైదరాబాద్ లో గల ల్యాబ్ కి పంపడం నివేదిక ఆధారంగా కల్తీ అనే నిర్ధారణ అయితే వారిపై చట్టరీత్య చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ రకమైన ప్రజారోగ్యంతో చెలగాటమాడే ఆహార తయారీ దారులు మరియు ఆహారం అమ్మేవారు ఆహార పరిరక్షణ ప్రమాణాలను పాటించి, ఫుడ్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా ఆహారాన్ని ప్రజలకు విక్రయించాలని హెచ్చరిస్తూ లేని యెడల చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తూ అవసరమైతే సంబంధిత శాఖ సహాయంతో సీజ్ కూడా చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఆహారాన్ని తయారుచేసి, నిలువ చేసి, రవాణా చేసి ప్రజలకు అమ్మే వ్యాపారస్తులు కల్తీల పట్ల అవగాహన పెంచుకోవాలని, ప్రజలకు స్వచ్ఛమైన శుచి, శుభ్రత గల ఆహార పదార్థాలను మరియు ఆహార వ్యాపారులు సరైన బాధ్యతతో వ్యవహరించాలని, సురక్షితమైన కల్తీ లేని ఆహారాన్ని ప్రజలకు అందించ వలసిందిగా వ్యాపారస్తులను టాస్కోర్స్ టీం హెడ్ వి. జ్యోతిర్మయి సూచించారు. ఈ నిబంధనలు పాటించని యెడల చట్ట ప్రకారం శిక్షకు గురి కాబడతారని హెచ్చరించడం జరిగింది.ఈ టాస్క్ ఫోర్స్ దాడులలో అధికారులతో పాటు పలువురు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## 15 గంజాయి కేసులలో నిందుతుడు అరెస్ట్

**గతంలో గంజాయి కేసులలో ఉన్న వారిపై పటిష్ట నిఘా**


జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై పటిష్ట నిఘా ఏర్పాటు చేసి


**మనప్రజాప్రతినిధి//రాజన్న సిరిసిల్ల తేదీ, 06,మే:**ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ....గంజాయి అక్రమ రవాణా కేసులో ఎండి. హమ్మద్ 23 తండ్రి రఫిక్, సిరిసిల్ల అనే వ్యక్తిపై జిల్లాలోని సిరిసిల్ల, ఎల్లారెడ్డిపేట,తంగాలపల్లి,బోయినపల్లి,చందుర్తి పోలీస్ స్టేషన్ లలో 15 కేసులు నమోదు కాగా సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్లో 04 కేసులలో,చందుర్తి పోలీస్ స్టేషన్లో 01కేసులో పరారీలో ఉండగా సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ ఆధ్వర్యంలో ఈరోజు సిరిసిల్లకి వస్తున్నాడన్న సమాచారం మేరకు ఎండి హమ్మద్ పట్టణంలోని ఎల్లమ్మ చౌరస్తా వద్ద అరెస్ట్ చేసి విచారణ అనంతరం రిమాండ్ కి తరలించడం జరుగుతుందన్నారు.. గంజాయి అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్ లు చేపడుతూ గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపడం జరుగుతుదన్నారు గంజాయి రహిత జిల్లాగా మార్చడాని జిల్లా పోలీస్ విస్తృత కార్యక్రమలు చేపడుతూ ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతుందని,గంజాయి నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు.జిల్లాలో గంజాయి విక్రయించిన, సాగు చేసిన,రవాణా చేసిన సేవించిన వారి సమాచారం 87126 56392 నంబర్ కి అందించలని,సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుదని జిల్లా ఎస్పీ గారు ఈసందర్భంగా తెలిపారు.

ఎస్పీగారి వెంట సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ,క్రైమ్ కానిస్టేబుల్ శ్రీకాంత్,కానిస్టేబుల్ ఇంతియాజ్ ఉన్నారు.

## మల్లన్న ఆలయంలోని హుండీకి కన్నం వేసిన కేటుగాళ్ళు

**హుండీలో కానుకలు చోరీచేసిన నలుగురుపై కేసు నమోదు**



**శ్రీశైలం మే 6 (మన ప్రజాప్రతినిధి):**ఆలయ ఉద్యోగిపై సస్పెన్షన్ వేటుకు రంగం సిద్ధం చేసిన ఈవో శ్రీనివాసరావు శ్రీశైల దేవస్థానంలోని మల్లికార్జున స్వామి గర్భగుడిలో ఉన్న హుండీకి ఇద్దరు మైనర్లు చోరీ చేస్తూ పట్టుబడ్డారు ఈనెల 1న ఉచిత దర్శన క్యూలైన్ ద్వారా అలయంలోకి ప్రవేశించిన మైనర్లు గర్భగుడిలోని రత్నగర్భ గణపతి ఆలయం వద్ద ఉన్న(క్లాత్) హుండీని బ్లేడ్ తో కోసి,అందులో కొంత డబ్బు తీస్తుండగా దేవస్థానం అధికారులు అనుమానం రావడంతో దేవస్థానం సీసీ కంట్రోల్లో చూసి ఓ బాలుడిని పట్టుకోగా విషయం బట్టబయలైంది మైనర్ బాలుర వద్ద నుంచి సుమారు రూ.10,150 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు గత పది రోజుల నుంచి ఇద్దరు మైనర్లు దర్శనం పేరుతో ఉచిత క్యూలైన్ల ద్వారా ఆలయంలో తరచూ తిరిగినట్లు సమాచారం తెలుస్తోంది అయితే ఈవో ఆదేశాలతో దేవస్థాన సీఎస్ఓ ఫిర్యాదు మేరకు శ్రీశైలం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కేసు నమోదు చేసి గోప్యంగా పోలీసులు విచారణ చేసి ఇద్దరు మైనర్లు ఇద్దరు మేజర్ల పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు అయితే హుండీ చోరీ కేసులో నలుగురులో ఒక మగ ఒక ఆడ ఇద్దరు మైనర్ బారులు కావడంతో ఇద్దరిని మైనర్ బాలురని జువైల్ హోమ్ కు ఇద్దరిని రిమాండ్ కు తరలించారు అయితే చోరీ విషయమై విధుల్లో అలసత్వం ప్రదర్శించిన ఆలయ సీనియర్ అసిస్టెంట్ బాధ్యుడిని చేస్తూ సస్పెండ్ చేసేందుకు ఆలయ ఈవో శ్రీనివాసరావు రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం తెలుస్తుంది

## చేర్యాల పట్టణ కేంద్రంలో బెట్టింగ్ భూతం

**ఐపీఎల్ బెట్టింగ్ ఆడుతున్న వ్యక్తులను పట్టుకున్న సిద్దిపేట టాస్క్ ఫోర్స్ మరియు చేర్యాల పోలీసులు**




**మన ప్రజా ప్రతినిధి దినపత్రిక , చేర్యాల, జనగామ నియోజకవర్గం:** చేర్యాల పట్టణ కేంద్రంలో సిద్దిపేట టాస్క్ ఫోర్స్ మరియు చేర్యాల పోలీసులు, ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారంతో నిందితులను పట్టుకోవడం జరిగినది నిందితుల వివరాలు కమల్ల శ్రీనివాస్ తండ్రి రాములు, నివాసం చేర్యాల పట్టణం,కూరపాటి శివప్రసాద్, తండ్రి రాజన్న, గ్రామం రామవరం మండలం, అక్కన్నపేట,నర్ర చంద్రబాబు, తండ్రి నర్సయ్య, నివాసం చేర్యాల, ఎల్ల నవీన్ కుమార్, తండ్రి అంజయ్య, నివాసం చేర్యాల,చేర్యాల సిఐ శ్రీను కేసు వివరాలు తెలియపరుస్తూ చేర్యాల పట్టణం చెరువు సమీపంలో పై నిందితులు కలసి ఐపీఎల్ బెట్టింగ్ ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు చేర్యాల పోలీసులు వెళ్లి రైడ్ చేసి పై నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోగా మరికొంతమంది పారిపోయినారు, అదుపులోకి తీసుకున్న వారి వద్ద నుండి 76,400 రూపాయలు, నాలుగు మొబైల్ ఫోన్లో, మూడు మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకొని చేర్యాల పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. పై నిందితులు పై నలుగురు నిందితులను అరెస్టు చేయడం జరిగిందని సీఐ ఒక ప్రకటనలో తెలిపారు. కేసు పరిశోధన కొనసాగుతుంది మరికొంతమంది నిందితులను త్వరలో పట్టుకుంటామని తెలిపారు,ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఐపీఎల్ బెట్టింగ్ గ్యాంబ్లింగ్ పేకాట తదితర చట్ట వ్యతిరేకత కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.గ్రామాలలో గాని పట్టణంలో కానీ ఎవరైనా పేకాట గంజాయి ఇతర మత్తు పదార్థాలు బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించినట్లయితే వెంటనే డయల్ 100 లేదా చేర్యాల పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.చేర్యాల ప్రొఫెషనల్ ఎస్ఐ సమత హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు......

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:**తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఇళ్ల నిర్మాణంపై ప్రజలకు అవగాహన కల్పించాలి నిరుపేదలైన లబ్ధిదారులకు డ్వాక్రా ద్వారా రుణాలు మంజూరు చేయాలి కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇళ్ల పనుల పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ నిబంధనల ప్రకారం అర్హులకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయింపు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో పైలెట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల పనుల పురోగతి, ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.పైలెట్ గ్రామాలలో 878 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తే, 409 ఇండ్లు బేస్మెంట్ స్థాయి వరకు నిర్మించామని, 370 లబ్దిదారులకు ప్రభుత్వం మొదటి విడత లక్ష రూపాయల ఆర్థిక సహాయం విడుదల చేసిందని అన్నారు. మిగిలిన గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని అధికారులు వివరించారు.మోడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, పైలెట్ ప్రాజెక్టు మంజూరు చేసిన ఇళ్ల పురోగతి, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికపై కలెక్టర్ మండలాల వారీగా సమీక్షించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు ఒక గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను గ్రౌండింగ్ చేసే ముందు సంబంధిత లబ్దిదారులకు, మేస్త్రీ లకు మండల కేంద్రంలో మోడల్ ఇందిరమ్మ ఇళ్లను చూపించి, తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఇంటిని ఎలా నిర్మించుకోవాలో హౌజింగ్ శాఖకు ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించిన అసిస్టెంట్ ఇంజనీర్ ద్వారా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు.మండల కేంద్రాలలో జరుగుతున్న మోడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి వివరాలు ప్రతి వారం రిపోర్ట్ అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం 4 విడతల్లో లబ్దిదారులకు ఆర్థిక సహాయం అందిస్తుందని, మొదటి విడత పెట్టుబడి పెట్టలేని నిరుపేదలు ఉంటే డ్వాక్రా ద్వారా రుణాలు అందించాలని, పైలెట్ ప్రాజెక్టు లో దాదాపు 300 పైగా పేదలకు అందించామని అన్నారు.ఇంటి నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులతో చర్చించి త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని, డబ్బు సమస్య ఉంటే డ్వాక్రా ద్వారా రుణాలు అందించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వివరాలను ఎప్పటికప్పుడు పంచాయతీ కార్యదర్శి ఫోటో తీసి అప్ లోడ్ చేస్తారని, వీటిని అసిస్టెంట్ ఇంజనీర్, డీ.ఈ. క్షేత్ర స్థాయిలో ధృవీకరణ చేస్తారని, జిల్లా కలెక్టర్ ఆమోదం తర్వాత ప్రభుత్వానికి వెళ్లి లబ్ధిదారులకు చెల్లింపులు జరుగుతాయని అన్నారు.వివాదాలకు తావు లేకుండా లబ్దిదారుల జాబితా ఎంపిక చేయాలని, ఖమ్మం జిల్లాలో డబ్బులు లేని కారణంగా గ్రౌండ్ చేయకుండా ఎవరు వేచి చూసేందుకు వీలు లేదని కలెక్టర్ తెలిపారు. గ్రామాల వారీగా లబ్ధిదారులతో సమావేశం నిర్వహించి అవసరమైన వారికి డ్వాక్రా రుణాలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.ఖమ్మం జిల్లాకు 14 వేల 763 ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తే, 10 వేల 921 దరఖాస్తులు సర్వే చేసి 9 వేల 150 దరఖాస్తులకు అర్హత ఉందని తేలిందని తెలిపారు. తుది లబ్దిదారుల జాబితా ర్యాండమ్ గా చెక్ చేసి అర్హులకు మాత్రమే జాబితాలో చోటు కల్పించారా లేదా గమనించి వివరాలు అందించాలని అన్నారు.ర్యాండమ్ చెక్ పూర్తి చేసుకున్న తర్వాత ఎంపిక చేసిన అర్హుల జాబితాను ఆమోదం తీసుకొని గ్రౌండ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులకు మాత్రమే ఇళ్ల కేటాయింపు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, ఈఈ హౌసింగ్ బి. శ్రీనివాస్, డిఇఓ సత్యనారాయణ, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు, ఆర్డీఓ కల్లూరు రాంచందర్, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మునిసిపల్ కమీషనర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక......

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :**ప్రతి విభాగంలో కేటాయించిన యూనిట్లలో 1:2 నిష్పత్తిలో జాబితా అందించాలి కలెక్టరేట్ లో రాజీవ్ యువ వికాసంపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఖమ్మం రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లబ్దిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజీవ్ యువ వికాసంపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ప్రతి మండలంలో ఎస్సి, ఎస్టీ, బీసి, మైనారిటీ, ఈబీసీ వర్గాల క్రింద రాజీవ్ యువ వికాసం క్రింద ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎన్ని ధృవీకరణ చేశాం, అర్హుల ఎంపికకు తీసుకున్న చర్యల గురించి కలెక్టర్ మండలాల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల ధృవీకరణ 90 శాతం పైగా పూర్తయిందని అన్నారు. తుది లబ్దిదారుల జాబితా ప్రతి విభాగంలో తయారు చేయాల్సి ఉంటుందని, బ్యాంకర్ల చేత లింకేజి రుణాలు మంజూరు చేసుకొని, జూన్ 2 నుంచి యూనిట్ల గ్రౌండింగ్ పై శ్రద్ధ పెట్టాల్సి ఉంటుందని అన్నారు.యువ వికాసం పథకం లబ్ధిదారుల జాబితా ఎంపిక పూర్తి పారదర్శకంగా జరగాలని, ఎటువంటి ఒత్తిడులకు తావు ఇవ్వడానికి వీలు లేదని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రాధాన్యత క్రమంలో న్యాయంగా ఉన్న అర్హుల జాబితా ను ఎంపిక చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ప్రతి మండలంలో వివిధ విభాగాలకు కేటాయించిన యూనిట్ల లక్ష్యం మేరకు 1:2 నిష్పత్తిలో లబ్దిదారుల జాబితా తయారు చేయాలని అన్నారు. యువ వికాసం పథకం ద్వారా ప్రజల జీవితాల్లో మంచి మార్పు సాధ్యమవుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు. యువ వికాసం దరఖాస్తుదారులలో లబ్దిదారుల ఎంపిక సమయంలో దివ్యాంగులకు, మహిళలకు, అతి పేదలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. నాణ్యతతో కూడిన 1:2 నిష్పత్తి జాబితా త్వరితగతిన సమర్పించాలని, ప్రభుత్వం నుంచి బీసీ ఫెడరేషన్ లకు కేటాయింపు జరగకపోతే, మన జిల్లాలో ఉన్న జనాభా లెక్కల ఆధారంగా కేటాయింపు చేసి ప్రతిపాదనలు అందించాలని అన్నారు.ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిఇఓ సత్యనారాయణ, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు, కల్లూరు ఆర్డీవో రాజేందర్, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మునిసిపల్ కమీషనర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి గంగ జాతర ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య





**ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా:**తాతయ్య గుంట గంగమ్మ జాతర సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మంగళవారం వివిధ శాఖల అధికారులతో కలసి పరిశీలించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న ఏర్పాట్లు, ఆలయంలో భక్తుల దర్శనానికి చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భక్తులు అమ్మవారి దర్శనానికి వచ్చే మార్గంలో ఇబ్బందులు కలగకుండా మార్కింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అన్ని మార్గాల్లో తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. పొంగళ్ళు పెట్టే ప్రాంతాల్లో అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని అన్నారు. భక్తులకు త్రాగునీరు అందేలా పలు చోట్ల కౌంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. జాతర సమయంలో భక్తులు సమన్వయంతో వ్యవహరించాలని, వృద్ధులు, పిల్లలు పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని భక్తులకు సూచించారు. ఆలయంలో ప్రదక్షిణలు చేసే సమయంలో, దర్శనానికి వెళ్ళే మార్గంలో ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. కమిషనర్ వెంట డి ఎస్పీ భక్తవత్సలం, సూపరింటెండెంట్ ఇంజినీర్లు శ్యాంసుందర్, కృష్ణారెడ్డి, ఈ.ఈ.లు తులసి కుమార్, రవీంద్ర, ఆలయ ఈ.ఓ. జయకుమార్, డీసీపీ మహాపాత్ర , హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, తదితరులు పాల్గొన్నారు..

# సేవా తత్పురుడైన మునిరత్నం నాలుగవ వర్ధంతి....





**ప్రజా ప్రతినిధి ఏర్పేడు మండలం:**రాష్ట్రీయ సేవా సమితి వ్యవస్థాపక కార్యదర్శి అధ్యక్షులు పద్మశ్రీ డాక్టర్ జి మునిరత్నం నాల్గవ వర్ధంతిని రాస్ సేవా నిలయం పాపా నాయుడు పేట నందు ఘనంగా నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథులుగా గౌరవనీయులు శ్రీ రాజశేఖర్ నాయుడు అధ్యక్షులు బాల భారతి ప్రోగ్రాం రాస్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ మాట్లాడుతూ జి మునిరత్నం ప్రారంభించిన కార్యక్రమాల ద్వారా నాలుగు రాష్ట్రాలలో లక్షల మంది పిల్లలకు, మహిళలకు, వృద్ధులకు, వికలాంగులకు, రైతులకు మత్తు వ్యసనపరులకు, కుటుంబ కలహాల వారికి మొదలైన ఎన్నో కార్యక్రమాల ద్వారా లబ్ధి చేకూరుతుందని, సేవా కార్యక్రమాల ఆశాజ్యోతి అని కొనియాడినారు. శ్రీ వేణుగోపాల్ చౌదరి ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ రాస్,శ్రీ భరత్ మేనేజర్ సప్తగిరి గ్రామీణ బ్యాంక్ వారు పూజా కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు .డాక్టర్ వెంకటేశ్వర్లు వాసన్ ఐ కేర్ తిరుపతి వారు కంటి సమస్యలకు ఆధునికమైన సాంకేతిక పరిజ్ఞానంతో సులభముగా పరిష్కరించుకో వచ్చని కంటి సమస్యలను అలసత్వం చేయక చూపించుకొని తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు .డాక్టర్ స్రవంతి జనరల్ ఫిజీషియన్ నారాయణాద్రి హాస్పిటల్ తిరుపతి వారు నెమ్ము ఆయాసం నీరసం గుండె సమస్యలకు పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగినది బిపి షుగర్ ఈసీజీ పరీక్షలు నిర్వహించి తగిన సూచనలతో పాటు టానిక్లు టాబ్లెట్లను అందించడం జరిగినది కంటి ఆపరేషన్లకు 118 మంది ఎంపిక కావడం జరిగినది వీరందరికీ వాసన్ ఐ కేర్ హాస్పిటల్ నందు ఆపరేషన్ చేయడం జరుగుతుందని ప్రాజెక్టు ఆఫీసర్ సి బాలాజీ రెడ్డి తెలియజేసినారు ఈ సందర్భంగా వృద్ధులకు ట్రై సైకిల్ ట్రైపాడ్ చేతి కర్రలు అందించడం జరిగినవి ఈ కార్యక్రమంలో అనాధరై ప్రాజెక్టు, డైరెక్టర్ హరిబాబు ప్రాజెక్ట్ ఆఫీసర్ జన శిక్షణ సంస్థ ఎం పి ఓ వాసన్ ఐ కేర్ నారాయణాద్రి హాస్పిటల్ వారి డాక్టర్స్ టీమ్స్ వెంకట్ కుమార్ ఫీల్డ్ ఆఫీసర్ ముని పార్థసారథి కోఆర్డినేటర్ మునీంద్ర కాష్ అండ్ క్రెడిట్ మేనేజర్ జి సురేష్ ఆడిటర్ జయప్రకాష్ ట్రైనింగ్ నాగరాజు దేవి భారతి కౌన్సిలర్ మహిళా పొదుపు సంఘాల మరియు మత్తుమందు బానిసల పునరావాస కేంద్రం సిబ్బంది పాల్గొనడం జరిగింది 459 మంది ఈ శిబిరంలో పాల్గొనడం జరిగింది.

# జెడ్ పి హెచ్ ఎస్, ఎస్ఎస్ సి, విద్యార్థులను అభినందించిన జిల్లాకలెక్టర్



**మనప్రజాప్రతినిధి //రాజన్న సిరిసిల్ల తేదీ ,06,మే:**జెడ్ పి హెచ్ ఎస్ అంబేద్కర్ నగర్, సిరిసిల్ల పాఠశాలలో విద్యనభ్యసిస్తూ ఎస్ ఎస్ సి 2025 బోర్డు పరీక్షల్లో 35 మంది విద్యార్థులు హాజరయ్యారు. అందులో 500 పైగా మార్కులు సాధించిన 5గురు విద్యార్థులు గుండ్లపెల్లి వరుణ్ (548), చిప్ప మేఘన(545), కైరంకొండ శ్వేత(521), సిరిమల్ల అక్షయ శ్రీ(514), యెన్నం అమృత్ సాగర్(512) విద్యార్థులను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గారు అభినందిస్తూ ఈ ఫలితాలకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు పొలాస మల్లేశం గారిని మరియు ఉపాధ్యాయ బృందాన్ని ప్రశంసించారు. కలెక్టర్ గారు మాట్లాడుతూ జీవితంలో ఒక లక్ష్యాన్ని పెట్టుకుని లక్ష్య సాధనకు నిత్యం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు గూడూరు రవికుమార్, పర్కాల రవిందర్, జంగిటి భానుచందర్ గార్లు పాల్గొన్నారు.

# ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

## వ్యవసాయ విస్తరణాధికారి లతశ్రీ



**మనప్రజాప్రతినిధి/రాజన్నసిరిసిల్ల తేదీ, 06 ,మే:**ఆధార్ తో ప్రతీ వ్యక్తి కి 12 అంకెల గుర్తింపు కార్డు ఇచ్చినట్టుగానే, ప్రతీ రైతుకి 11 అంకెల విశిష్ట గుర్తింపు నెంబర్ ఇవ్వడానికి గాను కేంద్ర ప్రభుత్వం ఫార్మర్ రిజిస్ట్రీనీ ప్రవేశ పెట్టడం జరిగింది. దీనిలో భాగంగా సిరిసిల్ల మండలంలో చంద్రంపేట మరియు బోనాల రైతు వేదికలలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ తేదీ 05/05/2025 రోజున ప్రారంభం అయింది. ప్రతీ రైతు తమ యొక్క ఆధార్ కార్డ్ వివరాలతో సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారిని సంప్రదించి, ఆధార్ కి లింక్ అయి ఉన్న ఫోన్ నెంబర్ కి మూడు ఓటిపి లు పొందుట ద్వారా రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యని పొందవచ్చు. రానున్న రోజుల్లో ఈ గుర్తింపు సంఖ్యని వ్యవసాయ శాఖ యొక్క కేంద్ర ప్రభుత్వ పథకాలకు తప్పనిసరి చేసే అవకాశం ఉంది. కావున సిరిసిల్ల మండలంలోని రైతులు అందరూ తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకుని గుర్తింపు సంఖ్యని పొందగలరని సిరిసిల్ల వ్యవసాయ అధికారి సందీప్ మండలంలోని రైతులకు పిలుపునిచ్చారు

# పోలీసు కుటుంబానికి ఆర్థిక చేయూత



**మన ప్రజా ప్రతినిది తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:**సూర్యాపేట జిల్లా ఎస్పీ కార్యాలయం చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ సూర్యాపేట జిల్లా తిరుమలగిరి పోలీస్ స్టేషన్ నందు పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ రమేష్ ఇటీవల ఆకాలంగా మరణించడం జరిగినది. దివంగత పోలీసు సిబ్బంది కుటుంబాల అవసరాలు తీర్చడంలో భాగంగా పోలీసు చేయూత పథకం ద్వారా హెడ్ కానిస్టేబుల్ రమేష్ కుటుంబ సభ్యులకు 2 లక్షల రూపాయల పోలీసు చేయూత పథకం చెక్కును ఎస్పీ నరసింహ ఐపిఎస్ మంగళవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో రమేష్ కుటుంబ సభ్యులకు అందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుంది. కుటుంబాన్ని పోలీస్ శాఖ అన్ని విధాల ఆదుకుంటుందని ఎస్పి తెలిపినారు. చేయూత పథకం నిర్వహణకు జిల్లా పోలీసు సిబ్బంది ప్రతి నెల జీతం నుండి విరాళం అందిస్తున్నారు అని అభినందించారు, పోలీసు కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు అన్నారు.ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పీ నాగేశ్వరరావు , సెప్షల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు, పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, వెల్ఫేర్ ఆర్ ఎస్సై సాయిరాం, బరోసా సెంటర్ మహిళా ఎస్సై మౌనిక, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ ను అభినందించిన జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:**సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం డ్రగ్స్ నిర్మూలన, డ్రగ్స్ వినియోగం వల్ల అనర్థాల గురించి ప్రజల్లో, యువతలో అవగాహన కల్పిస్తున్న ప్రభుత్వ ఉపాద్యాయుడు గోరంట్ల ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు రాచకొండ ప్రభాకర్ ను సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ మంగళవారం రోజు జిల్లా పోలీసు నందు సన్మానించి అభినందించారు. ఎస్పి మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు, ప్రస్తుత సమాజంలో యువత బాగా డ్రగ్స్ బారిన పడుతున్నారు,యువతను ఈ డ్రగ్స్ మహమ్మారి నుండి రక్షించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని కోరారు. ప్రభాకర్ విద్యార్థులకు విద్య నేర్పుతు తనకున్న సమయాన్ని డ్రగ్స్ నిర్మూలన కోసం ఉపయోగిస్తున్నారు అన్నారు. ఎవ్వరూ కూడా డ్రగ్స్ ను వినియోగించవద్దు అన్నారు, డ్రగ్స్ వాడితే యువత వారి భవిష్యత్తును కోల్పోతారు అన్నారు. డ్రగ్స్, గంజాయి లాంటి వాటిని మన సమాజం నుండి నిర్మూలించాలని అని కోరారు. డ్రగ్స్ రవాణా, వినియోగం లాంటి వాటిపై పోలీసులకు, డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ




**నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దిన పత్రిక ):**లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో నిమ్మల పాండురంగరావు ఆర్థిక సహకారంతో ఈ రోజు పేదలకు అల్పాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి పాల్గొని వారు మాట్లాడుతూ,"పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం సేవలందించడంలో లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుండే సంస్థ. అవసరం ఉన్న ప్రతి ఒక్కరికీ సేవలు అందించేందుకు క్లబ్ సభ్యులంతా తమ తోడ్పాటును అందించాలి,"లి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జోన్ చైర్పర్సన్ చల్ల ప్రభాకర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు, పూర్వ అధ్యక్షులు ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి, క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్,లయన్స్ క్లబ్ సభ్యులు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, కీత కనకయ్య, ఉప్పల లక్ష్మారెడ్డి, లాయర్ విశ్వనాథం, చిలక రాజు శ్రీను తక్కెళ్ళపల్లి నాగార్జున, మూలగుండ్ల వెంకటరెడ్డి, బసవకోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

## దివంగత మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి....
## మూడవ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.....




**ప్రజా ప్రతినిధి ఏర్పేడు మండలం:**మా నాన్న మాజీ మంత్రి దివంగత బొజ్జల గోపాల కృష్ణారెడ్డి మూడో వర్ధంతి సందర్భంగా ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఘన నివాళులర్పిస్తున్నాము. ఆయన ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాను. శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందు ఉంచాలన్నదే మా నాన్న ఆశయం ఆయన ఆశయాలకు అనుగుణంగానే నేను పని చేస్తున్నాను.

# సమాచార హక్కురక్షణ చట్టం నియోజకవర్గ అధ్యక్షుని ఎన్నిక

**హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షునిగా కొమ్ము మహేష్**
**నియామక పత్రాన్ని అందజేసిన సూర్యపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్.**



**మనప్రజాప్రతినిధి//హుజూర్ నగర్ నియోజకవర్గం:**సమాచార హక్కు రక్షణ చట్టం హుజూర్ నగర్ నియోజకవర్గం అధ్యక్షులుగా మేళ్లచేర్వు మండలానికి చెందిన కొమ్ము మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది.ఎన్నిక అనంతరం సమాచార హక్కు రక్షణ చట్టం సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అనేది భారత పౌరులకు ప్రభుత్వ సమాచారాన్ని పొందే హక్కును కల్పించే చట్టం.ఈ చట్టం 2005లో ఆమోదించబడింది. ఇది పౌరులకు ప్రభుత్వ పనితీరులో పారదర్శకతను,జవాబుదారీతనాన్ని పెంచేందుకు,అవినీతిని అరికట్టేందుకు ఉపయోగపడుతుంది అన్నారు.నూతన నియోజకవర్గ అధ్యక్షులుగా ఎన్నికైన కొమ్ము మహేష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం గురించి ప్రజల్లో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ,అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బయ్యారపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## గోశాల గోవులకు గ్రాసం ఇచ్చిన జక్కుల సాంబయ్య మరియు కాంగ్రెస్ నాయకులు




**మనప్రజాప్రతినిధి//హుజూర్ నగర్:**హిందూ సాంప్రదాయ సిద్ధాంతంలో సకల దేవతామూర్తుల స్వరూపంగా గోమాతను కొలుస్తూ పూజిస్తుంటారు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మట్టపల్లి లో శ్రీ రాజ్యలక్ష్మి గోశాలకు గోవులకు గ్రాసం గా తోడ్పాటు అందించాలని యాదవ సోదరుడు రెండవ వార్డు మాజీ కౌన్సిలర్ జక్కుల సాంబయ్యదాతగా మంగళవారం హుజూర్నగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు,మరియు ఉపాధ్యక్షులు కోడి ఉపేందర్ యాదవ్ , కోల్లపూడి యోహాన్, మాజీ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు, సోషల్ మీడియా వారియర్ కొత్తూరు క్రాంతి కుమార్, కస్తాల సైదులు,తండు సాయిరాం గౌడ్, కంప గోపి, పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సప్పిడి సావిత్రి, గడ్డము అనిల్, గొట్టే కిరణ్ జానీ మరియు అభయాంజనేయ దేవస్థాన చైర్మన్ పోలిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు మట్టపల్లి గోశాలలో 150 గోవులు వున్నాయని సర్వదేవతల నిలయం గోమాత, అట్టి గోమాత లకు గడ్డి, బెల్లం, నవధాన్యా లు , గ్రాసం ఇచ్చిన దాతలకు అష్ట ఐశ్వర్యాలు ,ఆయరారోగ్యాలు ఇవ్వాలని గోమాతల ను కోరుతున్నాము. పుట్టినరోజు, పెండ్లిరోజు సందర్భంగా చెప్పండి.పశుగ్రాసం కొరత లేకుండా ధాతలు రైతులు ముందుకు వచ్చి గడ్డిని గోశాలకు వితరణ చేయాలని తెలిపారు ఒక ట్రాక్టర్ గ్రాసాన్ని తరలించడం జరిగింది.

## భారత్ లో బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్.. కీలక అప్ డేట్

**ముంబై:**భారతదేశంలో ప్రతిష్టాత్మకమైన ముంబై - అహ్మదాబాద్ హైస్పీడ్ రైల్ ప్రాజెక్ట్ లో తాజాగా ఓ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇందులో భాగంగా... కెపాసిట్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్, ఎస్.సీ.సీ. ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ తో తమ జాయింట్ వెంచర్ కు హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్.హెచ్.ఎస్.ఆర్.సీ.ఎల్) నుంచి లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్సీ (ఎల్.ఓ.ఏ) లభించిందని ప్రకటించింది.అవును... ముంబై - అహ్మదాబాద్ హైస్పీడ్ రైల్ ప్రాజెక్ట్ కు సంబంధించి కెపాసిట్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్, ఎస్.సీ.సీ. ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ తో తమ జాయింట్ వెంచర్ కు హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ నుంచి లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్సీ లభించిందని ప్రకటించింది. జీఎస్టీ మినహా ఈ ప్రాజెక్ట్ విలువ రూ.384.72 కోట్లుగా చెబుతున్నారు.ఇదే సమయంలో తాజా ఒప్పందంలో ప్రతిష్టాత్మకమైన ముంబై అహ్మదాబాద్ హై స్పీడ్ రైల్ ప్రాజెక్ట్ కోసం గుజరాత్ లోని ఆరు వేర్వేరు ప్రదేశాల్లో నిర్వహణ, సాంకేతిక కేంద్రాల రూపకల్పనతో పాటు నిర్మాణం ఉంటుందని సంస్థ ప్రకటించింది. దీంతో... ఈ హై స్పీడ్ రైల్ ప్రాజెక్ట్ లో ఓ కీలక పరిణామం చోటు చేసుకున్నట్లే!ఈ సందర్భంగా స్పందించిన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రాహుల్ కత్యాల్ మాట్లాడుతూ.. ప్రతిష్టాత్మక ముంబై %-% అహ్మదాబాద్ హై స్పీడ్ రైల్ ప్రాజెక్ట్ కోసం నేషనల్ హై స్పీడ్ రైల్ కార్పొరేషన్ తమకు బాధ్యత అప్పగించినందుకు సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. ఇదే సమయంలో తమ శక్తి, సామర్థ్యాలపై వారు ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. ఇది తమ సంస్థ ప్రయాణంలో ఓ మైలు రాయని అన్నారు.

## ఆర్టీసీ సమ్మె వేళ అనూహ్య పరిణామాలు

**హైదరాబాద్:**తెలంగాణలో ఆర్టీసీ సమ్మె వేళ కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ అర్ధరాత్రి నుంచి సమ్మె ప్రారంభం అయితే దాదాపు ఆరు వేల బస్సులు నిలిచిపోనున్నాయి. మంత్రి పొన్నం తో సంఘాల నేతల భేటీ అయ్యారు. చర్చలతోనే సమస్యల పరిష్కారం వస్తుందని సూచన చేసా రు. మరో వైపు సమ్మెకు వెళితే ఎస్మా ప్రయోగిస్తామని ఆర్టీసీ యాజమాన్యం హెచ్చరించింది. కాగా, తమ సంఘం కార్మికులు విధులకు వస్తారని టీఎంయూ నాయకుడు అశ్వత్థామరెడ్డి వెల్లడించారు. ఇటు జేఏసీ సమ్మె యథాతథమని స్పష్టం చేసారు. వందల మంది ఆర్టీసీ కార్మికులు కవాతు చేసారు. దీంతో, సమ్మె వేళ చివరి నిమిషంలో జరిగే పరిణామాల పై ఉత్కంఠ కొనసాగుతోంది.

# ఏపీపీఎస్సీ గ్రూప్-1 కేసులో తొలి అరెస్టు సీనియర్ ఐపీఎస్ పీఎస్సార్

**అమరావతి :** అయిన సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్సార్ ఆంజనేయులుకు మరిన్ని చిక్కులు ఎదురుకానున్నాయా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్ ఛీఫ్ గా పనిచేసిన పీఎస్సార్ కూటమి ప్రభుత్వానికి టార్గెట్ గా మారారని ప్రచారం జరుగుతోంది. దీంతో సినీనటి కాదంబరి జెత్వానీని అక్రమంగా నిర్బంధించారనే కేసులో పీఎస్సార్ ను పోలీసులు అరెస్టు చేశారు. దీంతో దేశంలోనే జైలుకు వెళ్లిన తొలి డీజీ స్థాయి అధికారిగా తీవ్ర అవమానాన్ని ఎదుర్కొన్నారు. ఇక ఆయనపై మరో కేసు కూడా తెరపైకి తెచ్చిన ప్రభుత్వం.. అందులో ఏ2 నిందితుడిని మంగళవారం హైదరాబాదులో అరెస్టు చేసింది.ఏపీపీఎస్సీ గ్రూప్ -1 పరీక్ష పేపర్ల మూల్యాంకనంలో అవకతవకలకు పాల్పడ్డారని సీనియర్ ఐపీఎస్ పీఎస్సార్ ఆంజనేయులుపై ప్రభుత్వం కేసు నమోదు చేసింది. ఏ1 నిందితుడిగా ఆయనపై అభియోగాలు మోపిన ప్రభుత్వం.. కేసు దర్యాప్తులో భాగంగా ఏ2 నిందితుడిగా హైదరాబాదుకు చెందిన కామ్ సైన్ మీడియా డైరెక్టర్ పమిడికాల్వ మధుసూదన్ ను గుర్తించింది. గ్రూప్-1 పరీక్ష పేపర్ల డిజిటల్ మూల్యాంకనాన్ని కామ్ సైన్ సంస్థే చేపట్టింది. దీంతో ఐపీఎస్ అధికారి పీఎస్సార్ తో కలిసి అవకతవకలకు



పాల్పడినట్లు కామ్ సైన్ డైరెక్టరు మధుసూదన్ పై కేసు నమోదు చేసింది.సోమవారం విజయవాడ నుంచి హైదరాబాదు వచ్చిన పోలీసులు కామ్ సైన్ సంస్థ కార్యాలయంలో సోదారుల చేశారు. డైరెక్టర్ మధుసూదన్ ను సుదీర్ఘం ప్రశ్నించారు. అనంతరం మంగళవారం ఉదయం మధుసూదన్ ను అరెస్టు చేసి విజయవాడకు తరలిస్తున్నారు. గ్రూప్-1 కేసులో మధుసూదన్ తొలి అరెస్టుగా చెబుతున్నారు. దీంతో సీనియర్ ఐపీఎస్ పీఎస్సార్ ను కూడా అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయంటున్నారు.కరోనా సమయంలో నిర్వహించిన గ్రూప్-1 పరీక్షల మూల్యాంకనాన్ని మాన్యువల్ పద్ధతితోపాటు డిజిటల్ పద్ధతిలోనూ చేపట్టారు. ఒకే పరీక్షకు రెండు సార్లు మూల్యాంకనం చేయడంపై అభ్యర్థులు అప్పట్లోనే కోర్టులో కేసు వేశారు. తమకు కావాల్సిన వారి కోసమే ఇలా రెండుసార్లు మూల్యాంకనం చేశారని నిరుద్యోగ అభ్యర్థులు అప్పట్లో కేసు వేశారు. దీంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ విషయంపై ఫోకస్ పెట్టి కేసు నమోదు చేసింది. డిజిటల్ మూల్యాంకనం చేసినందుకు గాను కామ్ సైన్ సంస్థకు రూ.1.14 కోట్లు చెల్లించినట్లు పోలీసులు గుర్తించారు. సంస్థ డైరెక్టరు మధుసూదన్ ను ఏ2 నిందితుడిగా అభియోగాలు మోపారు. సోమవారం హైదరాబాదులోని పంచవటి కాలనీలో మధుసూదన్ కార్యాలయానికి వచ్చిన పోలీసులు సుదీర్ఘంగా ప్రశ్ని ంచారు. అప్పట్లో ఏపీపీఎస్సీలో ఏం జరిగింది? ఏపీపీఎస్సీ కార్యాలయంలో కాకుండా ప్రైవేటు రిసార్ట్స్ లో మూల్యాంకనం ఎందుకు చేశారు? అనే ప్రశ్నలు వేసినట్లు చెబుతున్నారు. డిజిటల్ మూల్యాంకనానికి వినియోగించిన ఎలక్ట్రానిక్ పరికరాలు, ఇతర డాక్యుమెంట్లను స్వాధానం చేసుకున్నారని అంటున్నారు. విచారణ అనంతరం ఆయనను అదుపులోకి తీసుకున్నారు.

# పాక్ పై భారత్ యుద్ధం సంచలన విషయం చెప్పిన మాజీ దౌత్యవేత్త



**న్యూఢిల్లీ:**పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ పాక్ మధ్య పరిస్థితులు తీవ్రరూపం దాల్చుతున్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో సరిహద్దు వెంబడి కాల్పుల విరమణ ఒప్పందాన్ని మీరుతుంది పాకిస్థాన్. మరోపక్క జమ్మూకశ్మీర్ లో ఉగ్రవాదులను ఏరివేసే పనిలో భారత సైన్యం బిజీగా ఉంది. ఈ సమయంలో పాకిస్థాన్ పై భారత్ ఎప్పుడు దాడి చేసేది చెబుతున్నారు ఆ దేశ మాజీ దౌత్యవేత్త.అవును... పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాక్ పై భారత్ ఏ క్షణమైన యుద్ధం ప్రకటించే అవకాశాలున్నాయనే చర్చ బలంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇదే సమయంలో.. 1971 తర్వాత భారత్ మాక్ డ్రిల్స్ నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా... బుధవారం అన్ని రాష్ట్రాల్లోనూ సివిల్ మాక్ డ్రిల్స్ చేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే పాక్ మాజీ దౌత్యవేత్త సంచలన ట్వీట్ చేశారు.ఇందులో భాగంగా... రష్యా విక్టరీ డే (మే9) తర్వాత పాకిస్థాన్ పై భారత్ దాడి చేసే అవకశం ఉందని పాక్ మాజీ దౌత్యవేత్త అబ్దుల్ బాసిత్ ట్వీట్ చేశారు. ఇదే సమయంలో.. 10, 11 తేదీలలో దాడి చేసే అవకాశం ఉందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీంతో.. ఈ ట్వీట్ సంచలనంగా మారింది.మరోవైపు.. పాకిస్థాన్ పై దాడి చేసేందుకు భారత్ సిద్ధమవుతోందని అంటున్నారు. ఈ వారాంతంలో ఎప్పుడినా పాక్ పై భారీ స్థాయిలో భారత్ "ఆపరేషన్" చేసే అవకాశం ఉందని అంటున్నారు. ఈ నేపథ్యలోనే మోడీ సర్కర్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా.. యుద్ధ సన్నద్ధతను సరి చూసుకునేందుకు బుధవారం మాక్ డ్రిల్స్ నిర్వహించాల్సిందిగా రాష్ట్రాలను ఆదేశించింది.

ఇదే సమయంలో యుద్ధ సన్నద్ధతపై కేంద్ర హొంశాఖ నేడు కీలక సమీక్ష చేపట్టింది! రేపటి మాక్ డ్రిల్స్ దృష్ట్యా పలు రాష్ట్రాల అధికారులతో హొంశాఖ మంగళవారం సమావేశం చేపట్టింది. ఈ మేరకు హొంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ నేతృత్వంలో ఈ సమీక్ష జరిగింది! సుమారు 244 జిల్లాల్లో మాక్ డ్రిల్స్ కు సంబంధించిన ఏర్పాట్లపై ఈ సమావేశంలో సమీక్షించారు!కాగా.. 1971 తర్వాత భారత్ లో ఇలాంటి డ్రిల్స్ జరగనుండటం ఇదే తొలిసారి! నాడు కూడా పాక్ తో యుద్ధం నేపథ్యంలోనే ఈ తరహా చర్యలు తీసుకున్నారు. డ్రిల్స్ లో భాగంగా వాయుదాడుల సైరన్ లు మోగించి అప్రమత్తం చేస్తారు. ప్రజలను ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించడం వంటి చర్యలు చేపడతారు.ఈ నేపథ్యలోనే రష్యా విక్టరీ డే (మే9) తర్వాత పాకిస్థాన్ పై భారత్ దాడి చేసే అవకాశం ఉందని పాక్ మాజీ దౌత్యవేత్త అబ్దుల్ బాసిత్ ట్వీట్ చేశారు. 10, 11 తేదీలలో దాడి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# 2027లో జగన్ పాదయాత్ర 2.0 ఎలా ఉండబోతోంది

**విశాఖపట్నం:**2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) వేగంగా కోలుకుంది. ఆరునెలలకే జగన్ బయటకొచ్చి కూటమి ప్రభుత్వంపై విమర్శలు ఎక్కుపెట్టారు. గత ఐదేళ్లుగా తిరుగులేని మెజారిటీతో (151 స్థానాలు) ప్రభుత్వాన్ని నడిపిన వైసీపీ, మొన్నటి ఎన్నికల్లో కనీసం ప్రధాన ప్రతిపక్ష హోదాను కూడా దక్కించుకోలేకపోవడం ఆ పార్టీ శ్రేణులకు, నాయకత్వానికి ఊహించని పరిణామం. ఈ భారీ ఎదురుదెబ్బ నుంచి పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇంకా పూర్తిగా తేరుకోలేదని, ఎక్కువ కాలం బెంగళూరులోని తన నివాసంలోనే గడుపుతూ, అప్పుడప్పుడు మాత్రమే తాడేపల్లిలోని పార్టీ కార్యాలయానికి వస్తున్నారని వార్తలు వస్తున్నాయి. ఇలాంటి క్లిష్ట సమయంలో, పార్టీ శ్రేణుల్లో ఆత్మస్థైర్యం నింపడం, భవిష్యత్ కార్యాచరణపై ఒక సంకేతం ఇవ్వడం లక్ష్యంగా, ఆ పార్టీ కీలక నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ సోమవారం ఒక ఆసక్తికరమైన మరియు ముఖ్యమైన ప్రకటన చేశారు. రాబోయే కొద్ది సంవత్సరాల్లో పార్టీ ఎలా ముందుకు సాగాలో వివరిస్తూ, 2027లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఒక భారీ పాదయాత్రను చేపట్టనున్నారని, అది గతంలో ఆయన చేపట్టిన "ప్రజా సంకల్ప యాత్ర" తరహాలో, "2.0 పాదయాత్ర" స్థాయిలో ఉంటుందని ఆయన వెల్లడించారు.

- విశాఖలో అమర్నాథ్ వ్యాఖ్యలు - శ్రేణులకు భరోసావిశాఖపట్నంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ రాబోయే ఐదేళ్ల కాలాన్ని



పార్టీ శ్రేణులు ఎలా ఎదుర్కోవాలో దిశానిర్దేశం చేసే ప్రయత్నం చేశారు. ఎన్నికల ఓటమి తర్వాత నిరాశలో ఉన్న కార్యకర్తలకు భరోసా ఇచ్చే విధంగా ఆయన ప్రసంగం సాగింది. ఐదేళ్లు అంటే ఎంతో కాలం కాదని, "ఇలా కళ్లు మూసి తెరిచేలోగా" గడిచిపోతాయని ఆయన అన్నారు. ఇప్పటికే ఏడాది గడిచిపోయిందని, ఇంకా నాలుగు సంవత్సరాలు మాత్రమే మిగిలి ఉన్నాయని గుర్తు చేశారు. ఈ నాలుగు సంవత్సరాలు ఓపికతో, పట్టుదలతో, కష్టపడి పనిచేస్తే వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది ఖచ్చితంగా వైసీపీనే అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ మాట తాను సొంతంగా చెబుతున్నది కాదని, స్వయంగా జగన్ మోహన్ రెడ్డినే చెప్పారని ఆయన కార్యకర్తలకు తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి గతంలో ఏమైనా అన్యాయం జరిగి ఉంటే, ఈసారి తప్పకుండా గుర్తింపుతో పాటు న్యాయం జరుగుతుందని కూడా ఆయన భరోసా ఇచ్చారు.- 2027 టార్గెట్: పాదయాత్ర 2.0 ప్రణాళి కఅమర్నాథ్ ప్రసంగంలో అత్యంత కీలకమైన, రాజకీయంగా చర్చనీయాంశమైన అంశం వైఎస్ జగన్ పాదయాత్రపై చేసిన ప్రకటన. గత 11 నెలలుగా రాష్ట్రంలో కూటమి పాలనను చూసిన తర్వాత, ప్రజలు జగన్ పాదయాత్ర ఎప్పుడు మొదలెడతారని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని తాను గమనించానని గుడివాడ పేర్కొన్నారు. ఇదే క్రమంలో, "2027 వస్తే... జగనన్న పాదయాత్ర 2.0 ఉంటుంది" అని ఆయన స్పష్టం చేశారు. ఈ పాదయాత్రను చేపట్టాల్సిన బాధ్యత స్వయంగా జగన్ పైనే ఉందని కూడా గుడివాడ వ్యాఖ్యానించడం గమ నార్హం. 2017 నవంబర్ 6న ప్రారంభించి, 2019 జనవరి 9 వరకు దాదాపు 3,648 కిలోమీటర్లు సాగిన వైఎస్ జగన్ "ప్రజా సంకల్ప యాత్ర" 2019 ఎన్నికల్లో వైసీపీ ఘన విజయానికి ఒక ప్రధాన కారణమని విశ్లేషకులు భావిస్తారు. ప్రజల్లోకి నేరుగా వెళ్లడం, వారి సమస్యలను వినడం, పార్టీ సిద్ధాంతాలను వివరించడం ద్వారా జగన్ ప్రజలకు మరింత దగ్గరయ్యారు. ఇప్పుడు 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత, పార్టీని తిరిగి బలోపేతం చేసుకోవడానికి, ప్రజలతో అనుబంధాన్ని పునరుద్ధరించుకోవడానికి పాదయాత్ర మళ్ళీ ఒక ముఖ్యమైన సాధనంగా వైసీపీ భావిస్తున్నట్లు గుడివాడ వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. 2027 ను టార్గెట్ చేయడం ద్వారా, ఎన్నికలకు సుమారు రెండు సంవత్సరాల ముందుగా పాదయాత్ర ప్రారంభించి, సుదీర్ఘ ప్రణాళిక ఉన్నట్లు తెలుస్తోంది.

# దుబాయ్ లో భారతీయ బిలియనీర్ కు దేశ బహిష్కరణ



**దుబాయ్ :**యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లో ప్రముఖ వ్యాపారవేత్తగా పేరొందిన ఇండియన్ బిలియనీర్ బల్విందర్ సింగ్ సాహ్నీ కటకటాలపాలయ్యారు. మనీలాండరింగ్ వ్యవహారానికి సంబంధించిన కేసులో దోషిగా తేలడంతో కోర్టు ఐదేళ్లు జైలు శిక్ష విధించింది. ఇదే సమయంలో.. రూ.కోటి జరిమానాతో పాటు ఆస్తుల స్వాధీనానికి కోర్టు ఆదేశించింది.అవును... దుబాయ్ లో ఇండియన్ బిలియనీర్ బల్విందర్ సింగ్ సాహ్నీకి అక్కడ కోర్టు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. ఇదే సమయంలో జైలు శిక్ష పూర్తైన తర్వాత దేశం నుంచి బహిష్కరించాలని తీర్పు వెలువరించింది. షెల్ కంపెనీలు, ఫోర్జరీ ఇన్ వాయిస్ లతో 150 మిలియన్ దిర్హమ్ లు (సుమారు రూ.340 కోట్లు) మనీలండరింగ్ కు పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువె త్తాయి.ఆ.ఎస్.జీ. ప్రాపర్టీ డెవలప్మెంట్ కంపెనీ వ్యవస్థాపకుడు అయిన సాహ్నీ.. ఆర్థిక నేరాలకు పాల్పడినట్లు అభియోగాలు వచ్చాయి. ఈ క్రమంలో అతనితో పాటు మరికొందరిపైనా కేసు నమోదైంది. దీనిపై విచారన జరిపిన కోర్టు.. ఆర్థిక మోసాల ఆరోపణల్లో నిజమున్నట్లు తేల్చింది. ఈ నేపథ్యంలో తాజాగా తీర్పు వెలువరించింది.ఇందులో భాగ ంగా... బల్విందర్ కు ఐదేళ్ల జైలు శిక్ష ఖరారు చేసింది. భార తీయ కరెన్సీలో సుమారు రూ.1.14 కోట్లు జరిమానా విధిం చింది. ఇదే సమయంలో 150 మిలియన్ దిర్హమ్ లు (సుమారు రూ.340 కోట్లు) విలువైన ఆస్తులను జప్తు చేయాలని ఆదేశి ంచింది. శిక్ష పూర్తైన అనంతరం దేశం నుంచి పంపిం చేయాలని స్పష్టం చేసింది.కాగా రాజ్ సాహ్నీ గ్రూప్ (ఆర్. ఎస్.జీ) పేరుతో ప్రాపర్టీ డెవలప్మెంట్ కంపెనీని స్థాపించారు బల్విందర్. ఈయనకు దుబాయ్ స్పోర్ట్స్ సిటీలో ఖరీదైన ఇళ్లు, కమర్షియల్ కాంప్లెక్స్ లు, ఫైవ్ స్టార్ హోటల్ వంటి పలు ఆస్తులు ఉన్నాయి. ఈయన కంపెనీ దుబాయ్ తో కార్యకలాపాలు సాగిస్తోంది.

# ఎర్రకోట ఒక్కటేనా తాజ్ వద్దామొఘల్ వారసురాలికి సుప్రీం షాక్

**న్యూఢిల్లీ:**మొఘల్ వారసురాలికి దేశ అత్యున్న న్యాయస్థానం సుప్రీంకోర్టు షాకిచ్చింది. ఆమె దాఖలు చేసిన పిటిషన్ ను తోసిపుచ్చింది. ఈ సందర్భంగా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఎర్రకోటను తనకు అప్పగిం చాలని మొఘల్ చక్రవర్తుల వారసురాలు చేసిన అభ్యర్థనను తోసి పుచ్చటమే కాదు.. ఘాటు వ్యాఖ్యలు చేసింది. 'ఎర్రకోట మాత్రమే సరిపోతుందా? తాజ్ మహల్.. ఫతేపూర్ సిక్రీ వద్దా?' అంటూ ప్రశ్నిం చింది. చిట్టచివరి మొఘల్ చక్రవర్తి బహదూర్ షా జాఫర్ 2 మునిమనమడు బెదర్ భక్త భార్య సుల్తానా బేగం సుప్రీకోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేశారు. ఎర్రకోటను తనకు అప్పగించాలని ఆమె కోరారు. ఎర్రకోటకు అసలైన యజమానులైన మొఘల్ చక్రవర్తుల ప్రత్యక్ష వారసురాలు అనే కారణంతో దాన్ని తనకు అప్పగించాలని ఆమె డిమాండ్



చేశారు.ఆమె.. కోల్ కతా సమీపంలోని హౌరాలో నివసిస్తున్నారు.ఈ పిటిషన్ పై దిగ్భ్రాంత్రికి గురైన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా స్పందిస్తూ.. 'ఎర్రకోట మాత్రమే ఎందుకు? ఫతేపూర్ సిక్రీ.. తాజ్ మహల్ ను కూడా ఎందుకు అడగట్లేదు? మీరు దీని గురించి వాదించాలనుకుంటున్నారా? అని ప్రశ్నిస్తూ.. పిటిషన్ ను కొట్టేశారు. ఒకవేళ కుదరదంటే దీనికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం తనకు ఆర్థిక సాయం చేయాలని కోరారు. అయితే.. ఈ తరహా అంశాలతో కోర్టు గడప ఎక్కటం ఇదేమీ మొదటిసారి కాదంటున్నారు.గతంలోనూ సుల్తానా బేగం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన భర్త మొఘల్ వారసుడని.. బహదూర్ షా వారసుడిగా ప్రభుత్వం 1960లలోనే గుర్తించినట్లుగా పేర్కొన్నారు. ఆయా అంశాల్ని ప్రస్తావిస్తూ.. 2021లో ఎర్రకోటను తనకు అప్పగించాలని కోరుతూ ఆమె దాఖలు చేసిన పిటిషన్ ను విచారించిన ఢిల్లీ హైకోర్టు వెల్లడించారు.